

# భగవంతుడికో బహిరంగ లేఖ!

కప్పగంతుల మల్లికార్జున రావు

పేపర్లో ఆ వార్తను ఎంత సేపుగా చూస్తున్నానో నాకు గుర్తు లేదు. హటాత్తుగా అక్షరాలు అలుక్కుపోయి ఆ స్థానంలో పాతికేళ్ళనాటి వీరభద్రమూర్తి బొమ్మ ప్రత్యక్షమయింది.

బొమ్మలో వీరభద్రమూర్తికి నాలుగు చేతులు ఉన్నాయి. ఒక చేతిలో వేదపురాణేతిహాస శాస్త్ర గ్రంథాలు, మరో చేతిలో ఐశ్వర్య చక్రం—మూడో చేయి అభయ ముద్రలో, నాలుగోది వరదావ ముద్రలో ఉన్నాయి. మొహంలో ప్రశాంతత!

అంతలోనే ఆ బొమ్మ రెండు రూపాలుగా చీలింది.

అలా చీలగా తయారయిన మొదటి బొమ్మ చేతుల్లో సంఘసేవ, అభ్యుదయం, అన్న రెండు అట్టబోర్డులున్నాయి. మొహంలో దీక్ష, పట్టుదల, అసహనం, అసంతృప్తి, వేదన. శరీరమంతా కమిలిపోయినట్లు ఎరుపు డాలుగా ఉంది.

మూడో బొమ్మ మొహం రక్తపు ముద్దగా ఉంది. అగ్ని గోళంలా ప్రకాశిస్తూంది. ఒక చేతిలో

ఉపాశి, మరో చేతిలో మనకు అర్థం కాని బొమ్మల లిపిలో ఉన్న పుస్తకం ఉంది.

ఇల్లమీద ఏదో వస్తువు దొర్లినట్లయింది. పేపరంతా ఎర్రగా అయింది. రక్తమనుకుని ఉలిక్కి పడ్డాను. గుండె కొట్టుకుంది. తీరా చూస్తే ఎర్రటి సిరా!

పేపరు సిరాతో తడిసినంతమేరకు మోడరన్ ఆర్ట్ పీస్‌లా తయారయింది. పర్శనాలిటీ టెస్టు నిమిత్తం రోష్ రూపొందించిన ఇంక్‌బ్లాట్ నమూనా చిత్రాలు గుర్తుకొచ్చాయి.

అకస్మాత్తుగా వీరభద్రమూర్తి భార్య పేపరుకు మరో మూల ప్రత్యక్షమయింది. వరూధిని నాకు బాగా తెలుసు—

ఆమె ఏడిస్తే ఓదార్చేవాడినే! కానీ తీవ్రంగా ఏదీటో ప్రశ్నిస్తూన్న ఆమెను చూస్తూంటే నాకు భయమేసింది.

పేపర్లో వార్త ప్రకారం పోలీసులతో జరిగిన పోరాటంలో వీరభద్రమూర్తి చనిపోయాడు. కానీ నాకు తెలుసు. పోరాటం మిథ్య. కాల్పులు సత్యం. వీరభద్రమూర్తి చావు యదార్థం. అందుకు కల్పించిన కారణాలు పురాణ కథలు!సినిమా రియలిజం!

వీరభద్రమూర్తి భార్యవైపు బెరుకుగా చూచాను స్టెన్‌గన్‌లా ఆమె చూపు నాకంట్లోకి పేలింది. కళ్ళు మూసుకున్నా.

వీరభద్రమూర్తి మరణానికి నేనే కారణం అని పించిం దెందుకో!

* * *

ఇరవై అయిదేళ్ళ క్రితం సంగతి. డిగ్రీ చదివిన రెండేళ్ళు నేనూ, వీరభద్రమూర్తి క్లాస్ మేట్సుమే కాదు—రూమ్ మేట్సుము కూడా.

అదే ఆశ్చర్యం అందరికీ! ఆర్థికంగానే కాదు—ఆలోచనల్లో—అలవాట్లలో కూడా మా ఇద్దరి మధ్య ఇబ్బడి ముబ్బడి వ్యత్యాసం ఉంది.

ఇద్దరం పుస్తకాల పిచ్చోళ్ళమే. అయితే అతను చదివేది మతగ్రంథాలు. నేను చదివేది రాజకీయాలు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక ధర్మం, గాడిద గుడ్డు అనే వాడతను. నా మతం మార్క్సు మతం. లెనిన్ ఆరాధ్యం. ప్రతి విషయాన్ని వారిద్దరి కళ్ళతో, అదే కోణంలో చూడడం అలవాటయింది.

తెల్లవారుజామునే లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి, సంధ్యావందనం, జపం అంటూ పీటం వేసేవాడతను.

ఎర్రనైన సూర్యుడిని తప్ప ఉదయించే సూర్యుడిని చూడనని శపథం చేసినట్లు, నేను లేచే సరికే, జాము ప్రొద్దెక్కేది. లేవగానే సిగరెట్టు వెలిగించి, పుక్కిలించి ఉమ్మేసి, కాఫీ హొటలు మీదికి దండయాత్ర చేసేవాడిని.

వీరభద్రమూర్తి కాఫీ తాగడు. సిగరెట్టు పీల్చడు. బ్రాందీ, ఒమ్ముల సంగతులు చెప్పనక్కర లేదు. వీటిలో ఏదో ఒకటి లేకపోతే నేను నిముషం ఉండలేను.

ఆధ్యాత్మిక సబంధమైన కార్యక్రమాలెక్కడ జరిగినా వీరభద్రమూర్తి అక్కడ ఉండేవాడు. సమ్మెలు, సత్యాగ్రహాలు, అలజడులు ఉంటే నేను అక్కడ ఉన్నట్టే లెక్క. కాలేజీ రాజకీయాలలో నాకు ప్రముఖ పాత్ర ఉంది.

వీరభద్రమూర్తి, కుడి. నేను ఎడమ అతను దక్షిణ ధ్రువం. నేను ఉత్తర ధ్రువం.

నిజానికి మేమిద్దరం కలిసి ఉండటం అసహజత్వానికి పరాకాష్ఠ. భారత దేశంలో పార్టీలన్నీ ఏకమయినంత గొప్ప అబ్సర్డిటీ!

అయినా నేను వీరభద్రమూర్తితో కలిసి ఉన్నానంటే అందుకు కారణాలు రెండు. ఒకటి అతని వ్యక్తిత్వం—మంచితనం. రెండు నా అవసరం.

నేను బీదవాడిని. రూముకు అద్దె చెల్లించలేనంత బీదవాడిని. అలాగని అవసరాలు తీర్చుకోవటం కోసం అమ్ముడు పోయే తత్వమూ కాదు. వీరభద్రమూర్తితో ఆ అవసరం కలగలేదు.

వీరభద్రమూర్తిది సాత్విక ప్రవృత్తి. అయితే స్థిర నిశ్చయం, కార్యశూరత్వత కలిగిన వ్యక్తి. అవతలవాడు ఏం చెప్పినా వింటాడు. మంచిదనుకుంటేనే ఆచరిస్తాడు. డబ్బు ఖర్చు పెట్టడంలో అంతే. పొగడ్తలకు పొంగి, భేషజాలకు లొంగి పైసా ఎవ్వరికీ ఇవ్వడు. తనకు నచ్చిన పనికి ఎవరూ అడగకుండానే ఎంతైనా ఖర్చు చేస్తాడు. పేరు. ప్రతిఫలం ఆశించడు.

"మూర్తి!" నీవు మంచివాడివే కాని, నీ మార్గమే చెడ్డదోయ్. త్రేతాయుగంలో ఉంటే ఎలా ఇంకా? బుజాన వేసుకుని మోయటానికి నీకా శవ సంస్కృతే చిక్కిందా?"

మరొకరైతే వాగ్యుద్ధానికి దిగుతారు. పిడివాదనలు చేస్తారు.

'విదేశీ శవాలకన్నా స్వదేశీ శవాలు మేలు కాదూ?' అని రెచ్చగొట్టి వాదనలోకి దింపుతారు.

కానీ వీరభద్రమూర్తి తత్వం వేరు. అతనికి నచ్చని అంశం చెప్పినప్పుడు నవ్వేవాడు. అప్పటికి


## తెలుగు కథల ప్రత్యేక సంచిక

**జూన్ 15 కు వెలువడుతుంది.**

ఇందులో పాఠకుల ప్రశ్నలకు

**కళావాచస్పతి శ్రీ జగ్గయ్య**

సమాధానాలను యిస్తారు. పాఠకులు తమ ప్రశ్నలను మే 1979 లోగా . . . క్రింది చిరునామాకు పంపించండి.

## రాజకీయాలపై వ్యంగ్యాత్మకమైన చిన్న కథల పోటీ

ఎ) కథ వ్రాతప్రతిలో 4 అరఠావు పేజీల దాకా ఉండవచ్చు. కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.

బి) స్కెచ్‌గా కూడ ఉండవచ్చు.

సి) ప్రచురణకు అంగీకరించిన కథకు *100 రూ॥ల పారితోషికం* ఉంటుంది.

డి) కథలను పంపుటకు ఆఖరు తేదీ: *5-5-1979*

చిరునామా:- జాగృతి, పి. బి. నెం. 363, ఐకింగ్‌హాంపేట, *విజయవాడ-520002.*

★ ఏజెంట్లులేని ప్రతిచోట జాగృతికి ఏజెంట్లు కావలెను.


73వ పేజీ కూడ చూడండి

మౌనంగా వూరుకుని ఎప్పుడో సందర్భం చూసుకుని సున్నితంగా చురక అంటించేవాడు.

'చెడ్డదైనా స్వంత ఆలోచన మంచిదయ్యా రత్నం. నమిలేసిన చెరకు గడకు రుచేముంటుంది చెప్పు? ఎంగిలి మాటలూ అంతే. నేను మార్క్సును చదివాను. మరి నువ్వు హిందూ మత గ్రంథాలు చదివావా? వాటి స్వరూపాన్ని, స్వభావాన్ని అర్థం చేసుకున్నావా? నిజానికి హిందూ సంస్కృతిలో నాస్తికత ఉంది, కమ్యూనిజం ఉంది, లేదని వాదించా లంటే నువ్వు రెండు వైపులా చూడాలి కదా? అన్ని గ్రంథాలు చదవాలి కదా?'

డిగ్రీ అయిపోతున్న రోజుల్లో వీరభద్రమూర్తి కాలేజీలో ఒక గొప్ప సంచలనాన్ని కలిగించాడు. ఉమెన్స్ కాలేజీలో చదివే ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

వీరభద్రమూర్తి పెళ్ళికి నేను వెళ్ళాను.

ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడన్న మాటే కాని అతని చర్యలో ఏ విప్లవం లేదు. అతను కులం, గుణం, వంశం అన్నీ చూచుకునే వరూధినిని ప్రేమించి నట్లు కనిపించింది. ఆలోచనల్లో, ఆచరణల్లో వరూధిని అతనికి డిటో.

ఎటొచ్చీ వీరభద్రమూర్తి చర్యలో నా కొక్క ప్రత్యేకత మాత్రమే కనిపించింది. వరూధిని బీద కుటుంబంలో పిల్ల. ఆ పిల్లను ప్రేమించి పెళ్ళి చేసుకోవటం ద్వారా ఒక పేద పిల్లను ఉద్ధరించిన ట్లయింది.

'ఉద్ధరించే దేమిటోయ్? పిచ్చి ఆలోచన... ప్రేమకు బీదరికం, వర్గ వ్యత్యాసాలు తెలుసా?'

'మరి మతాంతర, కులాంతర వివాహం చేసుకోక పోయావా? చూచి చూచి శాఖ, కులం అన్నీ సరిపోయిన పిల్లనే ప్రేమించాలా?'

'అంటే వరూధినిని ప్రేమించే ముందు నే నామె బయోడేటా తెలుసుకున్నా ననే నీ ఉద్దేశ్యం? పిల్లీ.'

డిగ్రీ తరవాత మూర్తి పల్లెటూరిలో పొలం పుట్రా మేనేజి చేసుకుంటూ స్థిర పడ్డాడు. నేను 'లా' చదివాను. బోర్డు తగిలించాను కాని కేసు లేం లేవు. పార్టీ వర్కుకు, ట్రేడ్‌యూనియన్ వ్యవహారా లకే నాకు టైమ్ సరిపోవటం లేదు.

అలాంటి రోజుల్లో ఒక సారి ఏదో పని మీద వీరభద్రమూర్తి వూరి కెళ్ళాల్సి వచ్చింది. అతనూ ఎన్నాళ్ళు గానో నన్ను ఆహ్వానిస్తున్నాడు.

ఎండా కాలం. సన్నుల మంటకన్నా సూర్యుడు తీవ్రంగా మండుతున్నాడు. సన్నులభారాన్ని మౌనంగా భరిస్తున్నట్లే గ్రామాల్లోని జనం ఎండ తీవ్రతనూ మౌనంగా మింగుతున్నారు. కొత్త సన్నులు వేసినప్పు డల్లా అరిచి అల్లరి చేసే అలవాటు నాకు. కానీ సూర్యుడి మీద ఏం సమ్మె చేసేటట్లు? ఎలా అరిచేది?

వూళ్ళో పని చూచుకున్నాకే వీరభద్రమూర్తి ఇంటి కెళ్ళాను. పంచలోనే ఒక 'దుశ్శకునం' ప్రత్యక్షమయింది.

కాషాయ వస్త్రాలు కట్టుకున్న ఒక వ్యక్తి కనిపించాడు. అతని ముందు ఒక పది మంది 'మూఢులు' కూర్చుని ఉన్నారు. వారి కేదో బోధిస్తున్నట్లుంది.

ఆయన నా వైపు ప్రశ్నార్థకంగా చూచాడు. నమస్కారం పెడతానని ఆశించాడేమో. నేను గొంగళి పురుగును చూచినట్లు చూస్తుంటే, నిరాశ చెందిన ట్లగుపించాడు.

వీరభద్రమూర్తి నన్ను ఆప్యాయంగా ఆహ్వానించాడు. భార్యను కేక వేసి పిలిచాడు. పెళ్ళి నాటి వరూధిని కా దామె.

మడి కట్టుకున్నట్లుంది. జాకెట్టు లేదు. పైట కొంగు కప్పుకుంది భుజాల చుట్టూ. జుట్టుకు తైల సంస్కారం చేసి చాలా రోజు లయినట్లుంది. నార పీచుల్లా వూగుతున్నాయి. నిత్య శిరఃస్నానాలేమో.

'గుర్తించారా నన్ను?'

వరూధిని నా వైపు చూసి నవ్వింది.

'ఏం? మీ రంతగా మారిపోయా రని అనుకుంటున్నారా? మగవాళ్ళ బుద్ధుల్లో మార్పు లుంటాయి కాని రూపాలు మారవండీ. ఆ అదృష్టం ఆడవారికే.'

సర్వ సాధారణంగానే అన్నట్లు కనిపించినా ఆమె మాటల్లో నా కేదో 'ధ్వని' వినిపించింది. అయినా అలాంటి విషయాలను సీరియస్‌గా తీసుకోని తత్వం నాది. పైగా ఆకలేస్తోంది.

'స్నానం చెయ్యి ముందు.'

స్నానం చేశాక ప్రాణం కొంచెం హాయిగా ఉన్నట్లుంది. తుండు గుడ్డతో వీపు తుడుచు కుంటూ పంచలో కెళ్ళాను.

మూఢ భక్తుల్ని పంపించినట్లుంది, కాషాయ వస్త్రాల వ్యక్తి ఒంటరిగా ఉన్నాడు. స్నానానికి పోయే ముందు ఆయన కథ చెప్పాడు మూర్తి.

'వీరభద్రమూర్తి స్నేహితుడివటగదా బాబూ? ఏ వూరు?'

నా కా వ్యక్తితో మాట్లాడ బుద్ధేయ లేదు. కానీ అక్కడ చల్లగా, హాయిగా ఉంది. ఇటు వైపు పంచలో కూర్చుంటూ నోటి కొచ్చిన అబద్ధం చెప్పాను.

'కులం? గోత్రం?'

'లేవు.' కటువుగానే అన్నాను.

'సంపాదించుకోవటానికి, పోగొట్టుకోవటానికి డబ్బు కాదుగా? నే నడుగుతున్నది కులగోత్రాలు.'

'అవే లేవు.'

'ఏం పాపం? ఎక్కడి కెళ్ళాయి?'

'శ్మశానానికి. తగలబట్టానికి.'

'హరహరా. నికృష్టమైన వంశంలో పుట్టి ఏం మాటలయ్యా అవి? కులభ్రష్టత్వం. ధర్మ భ్రష్టత్వం రెండూ పొందా వన్నమాట.'

'నేను సన్యాసిని. సర్వ సంగ పరిత్యాగిని.'

'అబ్బా! అయితే నా కులాన్ని పట్టుకుని ఎందుకుట వేలాట్టం?

'అబ్బాయ్, మర్యాదగా మాట్లాడు. నా స్థితికి వచ్చాక కదా అవన్నీ వదులుకోవలిసింది?'

'నీ స్థితే. ఏమిటట అది? పరాన్న భుక్కత్వమా? నల్ల మందు నూరి పోయుటమా? నీ స్థితి కే నెన్నడూ దిగజారను.'

'ఛీ. నువ్వు నాస్తికుడివి. నీతో మాట్లాడటం పాపం.'

విసురుగ లేచి లోపలి కెళ్ళాడు. మరు నిమిషంలో


## చిత్రకళ



స్థాపితం: 1957 ఫోన్ నెం. 846188

మీరు మీ ఇంటి యందుండే తపాల పాఠ ముద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్స రములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

యావద్భారత దేశము నుండియు, విదేశముల నుండియు అనేకులు మన విద్యాలయములో విద్యార్థులుగాచేరి ఉత్సాహముతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించు చున్నారా? వివరముల కొరకు తొమ్మిది పదిపైసల స్టాంపు లను పంపండి.

**SANTHANU'S CHITIRA VIDYALAYAM,**
**MADRAS - 2.**

ఉచితం! ఉచితం !!

## తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయుండి. వివరాలకు:


**BHARAT AYURVEDASHRAM,**
**P.O. Katri Sarai (Gaya)**

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించివల్లే
నయమవుతుంది



హ్యూలెట్స్ మిక్చర్

తాజా వార్తలకు
ఆంధ్రప్రభ - దినపత్రిక
చదవండి




యుద్ధం డిక్లేర్ చేశాడు.

"నాకు క్షమాపణ చెప్పుకొని, తీర్థం స్వీకరిస్తేనే గాని, అతను భోజనం చేసిన ఇంట్లో నేను భిక్ష స్వీకరించను."

స్వాముల వారి శపథాన్ని చెప్పి మూర్తి అసహాయంగా నా వైపు చూచాడు.

"మొదటి నుంచి నువ్వింతే మూర్తీ! చాందసత్వానికి బానిసవు. అభ్యుదయ శక్తుల కొమ్ము కాయలేవు. భోజనం ఖరీదు జంధ్యం అవుతే ఈ దేశంలో చాలా మంది జంధ్యాలు వేసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. కానీ అన్నంకోసం ఆ చప్పు పుచ్చు సన్యాసిలా, నా సిద్ధాంతాలను నేను అమ్ముకొనే వాడిని కానని నీకు తెలుసు. నా భోజనం గురించి నువ్వు బాధపడకు."

మూర్తి నవ్వేడు. నా చెయ్యి పట్టుకొని కుర్చీలో కూర్చోపెట్టేడు. "చాందసత్వానికి, అభ్యుదయానికి మధ్య స్పర్థగా నేను దీనిని చూడకూడదు రత్నం. నా కిది ఆతిథ్య సమస్య. ఈ వూరి పెద్దగా నాకు ఆయన, మిత్రుడుగా నీవు ఇద్దరూ నాకు అతిథులే. ఆతిథ్యం దగ్గర కుల వ్యత్యాసాలు నాకు లేవని ఈ వూర్లో అందరికీ తెలుసు. అలాగే వూరి పెద్దగా నేను ప్రజల అభిరుచుల కనువైన పనులు చేస్తాను కాని నా అభిరుచుల కనుకూలమైనవి కావు. సరే. నువ్వు ముందు భోజనం చేసి విశ్రాంతి తీసుకో."

మూర్తి చాందసాన్ని జయించానన్న భావన లీలా మాత్రంగా కలిగింది. కులరహితుడినైన నేను భోజనం చేసిన ఈ ఇంట్లో సన్యాసి ఎలా తింటాడా అని ఆలోచిస్తున్నాను.

"మీరు మంచిపని చేశారండీ అన్నయ్యగారూ. ఆ స్వాములవారికి మంచి గుణపాఠం నేర్పారు. ఆయన గారి ఆంక్షలతో నేను చస్తున్నాననుకోండి. సాగుతుంటే సరి—ఎన్ని ఆటలైనా ఆడవచ్చు."

అంటే నా వూహ రైటే. వరూధినికి మూర్తి పద్ధతులు ఇష్టంలేదు.

"మూర్తీ! అనుభవించాల్సిన వయసులో మడులు ఆచారాలు పేరిట, నీ చాందసత్వానికీ, నీ భార్యను బాధపెట్టడం ఏం న్యాయం? అన్నీ ఉన్న వాడివి అసలు నీ కెందుకుట ఈ బాధలు? బాధలు పడటానికి,త్యాగాలు చెయ్యటానికైనా మంచి కారణం ధ్యేయం ఉండాలి."

మూర్తి అప్పటికి మాట్లాడలేదు కాని కాస్సేపటికి అతని అసలు మూర్తి బయటపడింది.

"స్వామీ! మా వెంకట రత్నంకన్నా నేను చాలా అభ్యుదయగామి ననుకొనేవాడిని. అది నిజం కూడా. వాడు మార్క్స్ దగ్గర ఆగిపోయాడు. నేను ఇంకా ముందుకు చూస్తూ పోతున్నాను. కాని ఇవాళ మీ వల్ల వాడికి బ్రహ్మజ్ఞాని హోదా వచ్చింది. సన్యసించిన మీరే కులాలను, ఆచారాలను వదులుకోలేదు. కచ్చను, పట్టుదలను చంపుకోలేదు. మరి మీకోసం నా స్నేహాన్ని నే నెందు కొదులుకోవాలి? యవ్వనంలో ఉన్న నా భార్యను మా కక్కుర్తిని మడి ఆచారాలతో ఎందుకు బాధపెట్టాలి? మీరు కోరినట్లు ఇక మీకు నేను భిక్ష పెట్టలేను. మాకు చాతయిన రీతిలో భోజనం పెట్టగలం అభ్యంతరం లేకపోతే

తినండి. లేకపోతే ...''

ఆ తర్వాత మాట అనే అవసరం రాకుండానే స్వాములవారు అందుకొన్నారు.

'అన్నం బ్రహ్మ స్వరూపం. ఏ రూపంలో, ఎలా వచ్చినా కాదనకూడదు. మీ ఇష్టప్రకారమే కానివ్వండి.''

• • •

పార్టీ టిక్కెట్టుమీద నేను ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడే, మరో నియోజకవర్గం నుంచి వీరభద్ర మూర్తి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు విని నివ్వెరపోయాను. రాజకీయాలంటే మొదటినుంచీ అతనికి పడదని నాకు తెలుసు. అలాంటివాడు ఆక స్మాత్తుగా ఈ రాజకీయ రంగ ప్రవేశం ఎందుకు చేసినట్లు? ఎంత డబ్బుంటే మాత్రం రాజకీయ అనుభవం లేకుండా గెలవగలడా?

మా పార్టీ అభ్యర్థి ప్రచార నిమిత్తం ఆ నియోజకవర్గానికి వెళ్ళినప్పుడు వీరభద్ర మూర్తిని కలిసి ఇదే ప్రశ్నించాను.

నవ్వి వూరుకున్నాడు. కానీ సమాధాన మివ్వలేదు. మా పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ఉపసంహరించు కొనేలా నేను చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి.

చిత్రం ఏమంటే అతను ఎమ్మెల్యేగా గెలిచాడు, పెద్ద మెజారిటీతో. నేను డిపాజిట్ కూడా దక్కకుండా వోడిపోయాను.

నా వోటమి కన్నా వీరభద్ర మూర్తి విజయం నను తీవ్రంగా ఆలోచింపచేసింది. ఆలోచించగా, ఆలోచించగా వీరభద్రమూర్తి విధానం మొదటి నుంచీ ప్రజలకు సన్నిహితమైనదిగా తోచింది.

మార్క్స్, లెనిన్లు చెప్పిన సిద్ధాంతాలు మంచివే. కొన్ని దేశాలలో ప్రజల నవి ఆకర్షించి ఉండవచ్చు. కానీ ఈ దేశాని కొక ప్రత్యేకత ఉంది. విశిష్టమైన చరిత్ర, సంస్కృతి ఉన్నాయి. మరి ఇలాంటి దేశ స్థితికి, ప్రజల అభిరుచుల కనుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోవలసిన అవసరం లేదూ? ఆ మార్పు సాధ్యం కానప్పుడు ఆ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న మరో దాన్ని అంగీకరిస్తే నేం?

స్వార్థచింతన నా చేత ఇలా ఆలోచింపచేసి ఉండవచ్చు.

ఏమైతేనేం? పార్టీ మారేను. అధికారంలో ఉన్న పార్టీకి దగ్గరయ్యాను.

అదే సమయంలో వీరభద్రమూర్తి నే నొదిలేసిన పార్టీ వైపు జరిగేడు. అధికార పార్టీకి అతను అసెంబ్లీలో అగ్గిరాముడిలా తయారయాడు. ప్రజా సమస్యలు, అభ్యుదయం, ప్రభుత్వ వైఫల్యం అంటూ ఎన్నో ప్రశ్నలు, ఉపన్యాసాలు ...

''నే నెరిగిన వీరభద్రమూర్తి వేనా నువ్వు?''

అతను మామూలు ధోరణిలోనే నవ్వేడు.

''అది నేను వేయాల్సిన ప్రశ్న. చిన్నప్పటి నుంచీ అంతేలే—నేను వేయాల్సిన ప్రశ్నలు నీవు వేస్తూండేవాడివి.'

''మరి నీ దేవుడు, ఆధ్యాత్మిక చింతన ఇల్వది ధోరణి ఏమయింది? అభ్యుదయం, సంస్కరణ అంటూ రాజకీయాల్లోకి దిగావే?''

''ఆధ్యాత్మిక చింతనలో అభ్యుదయాన్ని చూడ

FREE ! ! ! **ముత్యాల సరాలు** ఉచితం!!

# ప్రతిఫలం

మెరుపు లాంటి వేగముతో లారీ కడ్డంగా పరుగెత్తుచున్న బాలుని ప్రాణాన్ని కాపాడాడు 'సుందర్'. ఆ ప్రయత్నములో తన కెదురుగా వచ్చిన స్కూటర్‌ను గుద్దుకొని చెయ్యి విరగ్గొట్టుకున్నాడు. అతన్ని చూచి అనేక మంది సానుభూతి చూపినా, ఆ బాలుని తల్లి దండ్రులు మాత్రం తమ కుమారుని ప్రాణం కాపాడిన వ్యక్తి బాగోగులను విచారించనూ లేదు, పిసరంత కృతజ్ఞత తెలుపనూ లేదు.

మానవ హృదయమనే పీఠం మీద పుష్పించే అత్యంత సుందరమైన పుష్పం 'కృతజ్ఞత'. ఇది మానవుల సహజ గుణం కాదు. హంస సహజంగా నీళ్ళ మీద ఈదు లాడుతుంది. మానవులకైతే నీళ్ళలో ఈదులాడటం నేర్వాలి. లేనియెడల నీటిలో మునిగిపోతాడు. మానవ సమాజములో కూడ కృతజ్ఞత కలిగియున్నవారు బహు కొద్ది మందే.

కనికరముతో లోకం పట్ల ఒనర్చిన ఎన్నో పనులను మానవులు గౌరవించరు. నిస్వార్థ సేవలో నష్టపోయిన వారి పట్ల సానుభూతి చూపరు. గౌరవం, గుర్తింపు, కృతజ్ఞత లాటివి ఏవియు లేకపోయినా, మేలు చేసినవారి పట్ల కీడు తలపెట్టేవారు లేకపోలేదు. పాలు పోసిన చేతులను కాటేసేవారు, ఏరు దాటి తెప్పలను తగులబెట్టేవారు, పాలుత్రాగి రొమ్ము గుద్దేవారు, తిన్న ఇంటి వాసాలు లెక్కించే వారు లోకంలో లేకపోలేదు.

మంచి కార్యములు చేయునప్పుడు ఎంతగా నిందింపబడినను ప్రభు కోసం మంచి కార్యములు చేయుటం ఎన్నడూ మానకూడదు. ఎందుకంటే ఇటువంటివికూడ మన జీవితాలకు లాభాలు సమకూర్చుతుంటాయి. ఒక మంచి కార్యం ప్రతిఫలాపేక్ష లేకుండా చేస్తామనే సంతోషం, సంతృప్తి మాత్రమే కాకుండా ఏదో ఒకనాడు సమస్తమునూ చూచే ఆ తండ్రి శ్లాఘనను కూడా అందుకుంటాము. ''ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ళు మాత్రం త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని యేసుక్రీస్తు పలికి యున్నాడు. కీర్తి శిఖరాల నందుకోవాలనే కోరిక ఏ మాత్రం లేకుండ కనికరముతో నిస్వార్థ ప్రేమతో క్రీస్తు పేరిట తోటి మానవులకు మేలు ఒనర్చిన ప్రతి క్రియా 'గిన్నెడు చన్నీళ్ళు'గా ప్రభు దృష్టిలో లెక్కింప బడగలదు.

ప్రతిఫలము కోరకుండా దైవప్రేమ కలిగి, తోటి మానవుల పట్ల మంచి క్రియలు విడువక ఒనర్చినప్పుడు అంతములో ప్రతిఫలము, ప్రశంస ఈ రెంటినీ పొందగలము. ఎటు తిరిగి అటువంటి మంచి హృదయము కలిగి యుండాలంటే మన దుష్ట హృదయం మార్పు చెంది యుండాలి. ఆ మార్పును కలుగ జేసే యేసుక్రీస్తు గూర్చి తెలుసుకున్నారా?

—చదలవాడ చంద్రమతీదేవి

| ఉచితం | ఉచితం |
|---|---|
| భగవత్స్వరూపుడైన యేసుక్రీస్తు జీవితచరిత్ర, ఆయన బోధలు తెలిపే అందమైన ఉచిత పుస్తకంగాని, ఆకర్షణీయమైన డిప్లొమా పొందటానికి ఉచితంగా లభించే బైబిల్ కోర్సుగాని కావాలనుకుంటే మీ చిరునామా ఈ రోజే తెల్పండి. పోస్టుఖర్చులు మేమే భరించి మీకు ఉచితంగా పంపుతాము. | ఇదీ అడ్రస్: ఎస్. జాన్‌డేవిడ్ A.M.G. పోస్ట్‌బాక్స్—12 చిలకలూరిపేట గుంటూరు జిల్లా |

Gospel Message Inserted by A.M.G.

లేని నీకు నేను చెపితే అర్థమవుతుందా? భగవద్గీతను తిరస్కరించి మార్క్సిజాన్ని గుడ్డిగా నమ్మటం అభ్యుదయం కాదు. రెంటిని గురించి ఆలోచించటం అభ్యుదయం. దేవుడు లేడంటూ మార్క్స్‌ను దేవుడిని చేయటం మూర్ఖత్వం. ఒక మత్తు వుంచి మరో మత్తుకు మారటమే ఇది. నే నే మత్తులో పడను."

ఆ తరవాత ఒకసారి ఏదో పని మీద వాళ్ళ వూరు వెళ్ళాను. మూర్తి వూళ్ళో లేడని తెలిసింది. అయినా వాళ్ళింటికి వెళ్ళాను.

వరూధిని మర్యాదలూ అవీ మామూలుగానే చేసింది. ఆమెలోనూ ఏమంత పెద్ద మార్పు కనిపించలేదు.

వీరభద్రమూర్తి రాజకీయాల్లోకి దిగడానికి ఆ రోజు స్వామీజీ సంఘటనే కారణం అని నా కనిపించిం దెందుకో. ఆ మాట వరూధిని అని వప్పుకుంటుందని ఆశించాను. చివరికి వెళ్ళబోయే ముందు నేనే ఆ ప్రసక్తి తెచ్చాను.

"మీకు మంచి చేయబోయి ఒక విధంగా ఆనాడు కీడు చేశానేమోనని బాధపడుతున్నాను నేను?"

అర్థం కానట్లు చూసిం దామె.

"సినిమా నటులకి, రాజకీయనేతలకి నటనలేం పెద్ద కష్టం కాదు. కానీ ఆనాడు మీ స్థితిని గ్రహించి మూర్తి కో గుణపాటం నేర్పాలనే అలా చేశాను. మతమత్తు పోయినట్లుంది కాని రాజకీయ మత్తులో పడ్డాడు పాపం!"

వరూధిని నవ్వింది. ఆమె నవ్వగా చూడటం అదే!

"అంటే—మీరు మూర్తిని మార్చామనుకొంటున్నారా? అంటే మీరు స్నేహితులే అయినా అతడిని గురించి మీకేమీ తెలీదన్న మాట! తన సుఖం, తనవాళ్ళ సుఖం తప్ప అతనికి ఎప్పుడూ అన్నీ కావాలి. మతమైనా, రాజకీయమైనా ఏవీ తనకోసం కాదు. జనం కోసం!

"మీరెప్పటికైనా అతనిని మార్చగలిగితే సంతోషిస్తాను."

అతనిని మార్చాలంటే ఒకటే మందు. ఎన్నికల్లో ఓడించడం—రాజకీయ జీవితానికి భరత వాక్యం పలకటం!

వచ్చే ఎన్నికల్లో అతనితో పోటీ చేసి ఎలాగైనా ఓడించాలని ఆ క్షణంలో నిశ్చయించుకున్నాను. అందుకే ధీమాగా వరూధినికి అభయమిచ్చాను.

"మారుస్తాను. రాజకీయాలు వదిలి ఇంటి పట్టున మీ ఎదుట ఉండేలా చేస్తాను—సరేనా?"

వెళ్తుంటే, వరూధిని ఎగతాళిగా నవ్వినట్లనిపించింది. పట్టుదల పెరిగింది.


కానీ నేనే పొరపాటు పడ్డాను. వరూధిని చెప్పింది రైటు.

నేను వీరభద్రమూర్తిని అర్థం చేసుకోలేదు కూడా.

"ప్రశ్నోత్తరాలు, వినతి పత్రాలు, వాకౌట్లు, తప్పులు చేయటం, ఎంక్వయిరీలు జరిపించటం—ఇదే పార్లమెంటరీ ప్రజాస్వామ్యమయితే నాకు దాని పట్ల విశ్వాసం సన్నగిల్లింది. 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు.' దీనికోసం నే నెవరినీ యాచించను—










ఆయుర్వేద సేవాశ్రమ్ లిమిటెడ్
ఉదయపూర్, వారణాసి, హైదరాబాద్.

"మనీశా" బ్యూటీ సెలూన్ బొంబాయికి చెందిన శ్రీమతి డి. కాంట్రాక్టర్ ఒక గణుతికెక్కిన హెయిర్ డిజైనర్. ఆమె యిలా అంటున్నారు:

"ప్రతి స్త్రీకి ఆమె వ్యక్తిత్వంతో పాటు ఆమె జుట్టు కూడా వేరుగా ఉంటుంది. ఇహ, గ్లీమ్ శ్రేణిలో గల షాంపూలలో సరిగ్గా మీ కేంకావాలో నాకు తెలుసు."



ప్రతి గ్లీమ్ షాంపూ దానిలోని ప్రత్యేక పదార్థాల మూలంగానూ, పుష్కలమైన నురగమూలంగానూ పూర్తి ఫలితాలను ఇస్తుంది. మీ జుత్తు ఏ రకానికి చెందినది అయినా, గ్లీమ్ మూలంగా దానికో కొత్త అందం సమకూడుతుంది. దాని ఫ్రెంచి సుగంధం మిమ్ము అంటిపెట్టుకునే వుంటుంది— ఎంతో పొదుపు కూడా.

G-48

గ్లీమ్ రెగ్యులర్

గ్లీమ్ ఎగ్

గ్లీమ్ టానిక్

ఇప్పుడు చవకైన 60 మి.లీ. సైజులో కూడా




గ్లీమ్ షాంపూ
ప్రఖ్యాత హెయిర్ డ్రెస్సర్ల మెప్పు పొందినది.

Geoffray Manners & Co. Ltd.

ఓ మంచి కానుక మిస్టర్ బిజ్ నుంచి!

75 పై. తగ్గింపు
3 కిలోల ప్యాక్ మీద

35 పై. తగ్గింపు
1.2 కిలోల ప్యాక్ మీద




త్వరపడండి!
సరుకు ఉన్నంతవరకే ఈ కానుక!

బిజ్
చక్కటి పొదుపు కోసం!

గోద్రెజ్ ఉత్పాదన

CA3GS-129-122 TEL

దాన్ని సాధిస్తాను" అన్నాడనాడు తిలక్. "తిండి, బట్ట, గూడు, ప్రజల హక్కు— అందుకు ప్రభుత్వాన్ని యాచించాల్సిన పని లేదు. పోరాడి సాధించాల్సిందే అని ఈనాడు నే నంటున్నాను" అంటూ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసి పారేశాడు వీరభద్రమూర్తి!

* * *

మంత్రిగా నేను వాళ్ళ వూరు వెళ్ళే సరికి వీరభద్రమూర్తి విప్లవం చాలా దూరం పోయింది వెనక్కి తిరిగి రాలేని కీకారణ్యంలో చిక్కుకొన్నాడతను. పోలీసుల వేటలో ఉన్న వ్యక్తి కనక నా కతను కనిపించే ప్రశ్న లేదు. అయినా ఆతని ఇంటికి వెళ్ళి భార్యను పలకరించిరావా లనిపించింది. తద్వారా అతని ఆచూకీ తెలవవచ్చునన్న ఆశ, ఆ వూరి ప్రజల దృష్టిలో నా ఇమేజి పెరుగుతుందన్న రాజకీయం కూడా కారణాలే!

ఉన్నంతలో వరూధిని నాకు మామూలుగానే మర్యాదలు చేయడానికి ప్రయత్నించింది. కాని ఒకనాటి ఆ ఇంటికి, ఇప్పటి ఇంటికి ఎంత భేదం?

ఆస్తంతా ఉద్యమానికి ఖర్చు పెట్టాడని నాకు తెలుసు.

"చదువుకునే రోజుల్లో వీరభద్రమూర్తి నాకు చాలా సహాయం చేశాడు. ఇన్నాళ్ళకి అతనికి సహాయం చేసే అవకాశం లభించింది నాకు. నా వల్ల ఏ సహాయం కావాలన్నా అడుగమ్మా. చేస్తాను."

"చేస్తారా? తప్పకుండా?"

ఆమెకు సహాయం చేయగలిగే అవకాశం లభిస్తున్నందుకు నిజంగానే సంతోషించాను. అధికారాన్ని ఉపయోగించకుండానే నేనిప్పుడు నా స్వంత డబ్బును ఎంతైనా ఇవ్వగలను. ఆమె చాలా దరిద్రంలో ఉంది.

"పతిభిక్ష పెట్టమని నే నడగను. కానీ మూర్తి చేస్తున్నది తప్పా? రైటా? ప్రభుత్వాన్ని సిన్సియర్‌గా ఆలోచించేటట్లు చేయండి. హింసామార్గం తప్పే. కానీ చాలా తప్పులను తొలగించటానికి అదో అస్త్రం అంటాడు మూర్తి. ఆ తప్పుల్ని తొలగిస్తే ఈ అస్త్రం యొక్క అవసరమే ఉండదుగా? ఆలోచించండి. ఇదే నేను కోరే సహాయం."

వరూధినికి మాట ఇచ్చిన ప్రకారం ఆలోచిస్తూనే ఉన్నాను.

అంతలో ఒక రోజు రాత్రి నా గదిలో ప్రత్యక్షమయ్యాడు మూర్తి.

"ఎప్పుడూ నువ్వు మా ఇంటికి రావటమే కానీ నేను మీ ఇంటికి ఎప్పుడూ రాలేదు. పైగా నువ్విప్పుడు మంత్రివికూడా అయ్యావు. చూసి పోదామని వచ్చా."

అకస్మాత్తుగా చూడగానే భయం వేసిన మాట నిజం.

పాత మూర్తిని తలుచుకోగానే ధైర్యం వచ్చింది.

'రాజకీయాల్లో ఇవాళ మంత్రి, రేపు సేవకుడు— అందులో ఆశ్చర్యం ఏముంది? పైగా చిన్నప్పటి నించి రాజకీయాలే నా వూపిరి అని నీకు తెలుసు కానీ నీ విషయమే ఆశ్చర్యం? నువ్వు చదివిన ఏ పాత గ్రంథాలు హింసను బోధించాయి? నీ ఆధ్యాత్మికతకు అర్థం ఏదీ?

మామూలుగానే నవ్వాడు మూర్తి—ఆ తరవాత కాస్సేపు మౌనం వహించాడు.

'శిష్ట రక్షణ కోసం, దుష్ట శిక్షణ కోసం రాము డంతటి వాడు ఆయుధాలని చేపట్టాడనికూడా తెలీదా? దుష్టుల్ని శిక్షించిందాకా అడవులు పట్టి తిరిగాడని తెలీదా? ఇంకా ఎన్ని ఉదాహరణలు చూప మంటావ్? పిచ్చివాడా—హింసా హింసలు పరస్ప రాశ్రితాలు. ఆధ్యాత్మికచింత నంటే ముక్కు మూసు కూర్చోవటమే కాదు, ధర్మం కోసం అధర్మంతో పోరాడటంకూడా. అదే నా ఆధ్యాత్మికతకు, మతానికి అర్థం. చిన్నతనం నుంచి నా అన్వేషణ అదే.'

తలుచుకుంటే అతడిని నేను పట్టిస్తాగలను కానీ నాకా ఆలోచనే రాలేదు ఆత నున్నంత సేపు ఎంతైనా అతను నా అతిథి. స్నేహితుడు.

'ఆధ్యాత్మిక వాది చావుకు ఎప్పుడూ భయపడడు రత్నం. ఎందుకంటే తన్ను తాను తెలుసుకున్న బ్రహ్మ కనక. అలాగే ఆకర్షణలకి లోను కాడు. ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత, నిశ్చలత ఉన్న వ్యక్తి కుడి ఎడమల్లో దేనికి చెందినా ఒకటే. భేదం లేదు.

'ఇంతకీ ఏమంటుంటావ్?'

అతను నవ్వి నవ్వాడు.

'రాజకీయనేతల్ని. అర్థం చేసుకుంటా వనుకున్నా. చేసుకోనకపోతే చెప్పి లాభం లేదు. చేసుకుని నటించినా అసలు లాభం లేదు.

అయినా ఆఖరి మాట. అర్థం చేసుకో.

అవకాశ వాదిగా సుఖపడే కన్నా ఆశావాదిగా కష్టపడి చనిపోవటంలో సుఖం, గౌరవం ఉన్నాయ్.

గుండెలకి గురి చూచి వదిలిన బాణంలా పని చేసింది మాట నా పైన. కొద్ది రోజుల తరవాత మంత్రిత్వాన్ని, ఆ తరవాత రాజకీయాలనే వదులు కున్నాను.

* —— * *

'నా కేమీ తెలియదు. వీరభద్రమూర్తి మరణా నికి నేను బాధ్యుడిని కాను. కాను.'

స్పృహ లేని స్థితిలో ఆ మాటల్ని ఎన్ని సార్లన్నానో నాకు తెలియదు. స్పృహ తెలిశాకకూడా చాలా సార్లు అనుకున్నా నని తెలుసు. అనగా, అనగా, అనుకోగా, ఆ వార్త ఇచ్చిన షాక్ నుంచి కాస్తంత తేరుకున్నాను. పేపర్లోకి చూచే ధైర్యం వచ్చింది.

వీరభద్రమూర్తి బొమ్మ. ఇంత అంత. . . అంతంత ఇంతింత. ఆకాశమంత అయింది.

అందులోనుంచి అనేక మంది మూర్తులు.. భద్రులు. వీరభద్రులు.

సైన్యంలో కవాతు చేస్తూ వస్తున్నారు. కొందరు హుషారుగా కత్తులు దూస్తూ వస్తు న్నారు. పైకి—పై పైకి—ఏ పైకి—ఎవరి పైకి?

నేనూ వాళ్ళల్లో ఒకడి నవుతే? హుషారు, ఆవేశం వన్నావహించాయి.

తెల్ల కాగితాన్ని తీసుకుని బరబరా ఏదో గీక సాగాను. చిత్రం. అది కవిత్వం. ఉత్తరం రాయ బోతే కవిత్వ మేమిటి?

"మూర్ఖుడు పాడవక ముందే విద్ర లేవటం అరోగ్యం.

తుపాను వచ్చి తుడిచేయక ముందే హెచ్చరికలు



'వసంత సుందరి' చిత్రం—మారేమండ శ్రీనివాసరావు

గ్రహించి జాగ్రత్త పడటం బుద్ధిమంతుడి లక్షణం.

ఆకలి వేసిన వాడు అన్నం కోసం తిరగబడి రక్తం తాగక ముందే గంజన్నా పోయటం కనీస మానవ ధర్మం.

విప్లవం, హింసలకు భయపడి తిట్టే కన్నా, వాటికి కారణాలు తెలుసుకుని తగు చికిత్స చేయటం రాజకీయం.

కుడి ఎడమల్లో ఏ దారైనా, కూడు పెట్టేది దెవరన్నదే సాధారణ మానవుడిని వేధించే అతి సామాన్యమైన ప్రశ్న.

చరిత్ర నేర్పే కళ్ళు మూసుకుని చేసిన తప్పులే చేస్తే చరిత్ర తిరగబడి పునరావృత్తం కావటం తథ్యం. సత్యం."

కలం ఆగిపోయింది.

ఇంతకీ ఈ ఉత్తరం ఏ తిరుగుబాటు దారికి రాస్తున్నట్లు? చిగునాను దేను జెగుగు, ఎవరిని సంబోధించి వ్రాసేటట్లు?

సామాన్యం. ఒక క్షణం మథనపడి ఉత్తరా న్నిలా పూర్తి చేశాను.

"ఇంటింటికీ ఇద్దరు వీరభద్రు లుదయించే స్థితి ఈ దేశానికి రానివ్వకు భగవంతుడా!

రత్నగర్భను రక్తగర్భగా మార్చకు. రాక్షసుల గడ్డగా చేయకు.

వీరభద్రమూర్తి కథను కంచికో, కాశీకో కాకపోతే రష్యాకో, చైనాకో, అమెరికాకో పంపు. కానీ అతని ధ్యేయాన్ని ఆశయాన్ని మంపేస్తు.

పొరూ వాయూ లేని దరిద్ర నారాయణు లందరి తరఫునా అభ్యర్థిస్తూ నీకు వ్రాస్తున్న బహిరంగ లేఖ ఇది.

సారె భగవంతుడా. . !"

*